ఈనాడు
దసరా, దీపావళి పండుగల సందర్భంగా
ఈనాడు పెళ్ళిపందిరి.నెట్
ఆన్‌లైన్ ప్యాకేజీలపై ప్రత్యేక తగ్గింపు
ఈనాడు పెళ్ళిపందిరి.నెట్
Online Matrimony Service from EENADU

| పసుపుపారాణి | ~~₹ 1390/-~~ | ₹ 1250/- |
|---|---|---|
| కల్యాణతిలకం | ~~₹ 1690/-~~ | ₹ 1520/- |

1st అక్టోబరు - 31st అక్టోబరు 2011 వరకు
www.eenadupellipandiri.net Ph: 040 - 49051234

ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH
హైదరాబాద్ 28-10-2011 శుక్రవారం సిటీ సంపుటి 38 . సంచిక 78
రూ. 3-00 పేజీలు 16+2
Published from Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Rajahmundry, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chenn

IIFL బం
• ఆభరణాల తణకాతో లో
• అతి తక్కువ వడ్డీ రేట్లు 1
SMS GOLD
99517 53124/
Give a Missed Call

# విద్యార్థులకు విషమ 'పరీక్ష'

## ప్రాంతీయ భాషల్లోనూ..



- వచ్చే ఏడాది నుంచే.. ఎంబీబీఎస్‌లో జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష
- 2013 నుంచి ఎండీ కోర్సులకూ వర్తింపు
- కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రి ఆజాద్ వెల్లడి

న్యూఢిల్లీ - న్యూస్‌టుడే

సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఎంబీబీఎస్, ఎండీ కోర్సులకు జాతీయస్థాయి ఉమ్మడి పరీక్ష నిర్వహిస్తున్నామని కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి గులాంనబీ ఆజాద్ వెల్లడించారు. ఈసారి ఎంబీబీఎస్‌కు మాత్రమే నిర్వహిస్తామని, 2013 నుంచి ఎండీ కోర్సుకూ దీన్ని వర్తింపజేస్తామని ఆయన గురువారం ఇక్కడ విలేఖరులతో చెప్పారు. "వైద్య విద్య ప్రవేశ పరీక్ష పారదర్శకంగా ఉండేలా దేశవ్యాప్తంగా ఉమ్మడిగా నిర్వహించాలని సుప్రీం కోర్టు.. భారత వైద్యమండలి (ఎంసీఐ)ని ఆదేశించింది. ఈ మేరకు ఎంసీఐ ఏడాది కిందటే నోటిఫికేషన్ (మిగతా 2లో)

- జాతీయ స్థాయి వైద్య పరీక్షపై ఆందోళన
- వ్యవధి తక్కువగా ఉంది
- సీబీఎస్ఈలో సన్నద్ధం కావడానికి సమయం సరిపోదు
- విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది: విద్యావేత్తలు

హైదరాబాద్ - న్యూస్‌టుడే

వచ్చే ఏడాది నుంచే జాతీయ పరీక్ష ద్వారా వైద్య విద్యలో ప్రవేశాలు జరుగుతాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టంచేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఒకే పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా ప్రవేశాలు జరగడాన్ని ఎక్కువ మంది విద్యావేత్తలు, విద్యార్థులు స్వాగతిస్తున్నా.. వచ్చే ఏడాది నుంచే అమలు చేయాలనే నిర్ణయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్ర పాఠ్య ప్రణాళిక ప్రకారం జరిగే ఎంసెట్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో జాతీయ పాఠ్య ప్రణాళిక మేరకు పరీక్ష రాయాల్సి రావడం విద్యార్థులను అయోమయానికి గురిచేస్తోంది. వారంలోగా దీనిపై ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు. భారత వైద్య మండలి (ఎంసీఐ) నిర్ణయించిన ప్రకారం వచ్చే ఏడాది మే 13న (రెండో ఆదివారం) ఈ పరీక్ష జరుగుతుందని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ వర్గాలు 'న్యూస్‌టుడే'కు వెల్లడించాయి.

వైద్యవిద్యలో సీటు సాధించడానికి విద్యార్థులు జూనియర్ ఇంటర్ నుంచే రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. కళాశాలల పనిదినాలు, జాతీయస్థాయి ఇతర పోటీ పరీక్షలను పరిగణనలోకి తీసుకుని సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రాంతంలో సుమారు 40 రోజులపాటు కళాశాలలు పనిచేయకపోవడం విద్యార్థులకు నష్టాన్ని కలిగించింది. రెండేళ్ల వ్యవధి కలిగిన ఇంటర్‌లో ఇప్పటికే 18 నెలలు పూర్తయింది. మరో ఆరు నెలల మాత్రమే వ్యవధి ఉంది. ఈ తరుణంలో వచ్చే ఏడాది నుంచే జాతీయస్థాయిలో పరీక్షను జరపాలని నిర్ణయించడం వల్ల రాష్ట్రానికి చెందిన విద్యార్థులు ర్యాంకుల్లో (మిగతా 2లో)

28-10-2011 Eenadu